నమస్తే తెలంగాణ
నిపుణ III
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీపరీక్షల ప్రత్యేకం
మంగళవారం 17 అక్టోబర్ 2023


పశ్చిమ యూరప్ వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్రవాహం?
ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్

మధ్యధరా రకం శీతోష్ణస్థితి ఐరోపాలో ఎక్కడ ఉంది?
దక్షిణ ఐరోపా

ఐరోపాలో సంవత్సరమంతా వర్షం సంభవించే ప్రాంతం?
పశ్చిమ ఐరోపా

భూమధ్యరేఖ దగ్గరగా ఉన్న ప్రవాహాలు అమెరికాలోని ఏ తీరానికి చేరుకుంటాయి?
తూర్పుతీరానికి

# ఐసీ చిప్ మీద ఉన్న పొర దేనితో తయారవుతుంది?




1. కింది వాటిలో గాంధీకి సంబంధించని ఉద్యమం ఏది?
   1) సహాయ నిరాకరణోద్యమం
   2) శాసనోల్లంఘన ఉద్యమం
   3) హోంరూల్ ఉద్యమం
   4) క్విట్ ఇండియా ఉద్యమం

2. సంకేతాల సహాయంతో కింది జాబితాల్లో సరిగ్గా జతపరిచినది ఏదో కనుక్కోండి?
   1) కామ్రేడ్ — ఎ) శ్రీమతి అనిబీసెంట్
   2) అల్‌హిలాల్ — బి) మహమ్మద్ అలీ
   3) జమీందార్ — సి) అబుల్ కలామ్ ఆజాద్
   4) కామన్‌వీల్ — డి) జాఫర్ అలీఖాన్
   1) 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
   2) 1–బి, 2–సి, 3–డి, 4–ఎ
   3) 1–సి, 2–బి, 3–డి, 4–ఎ
   4) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి

3. కింది వాటిలో బ్రిటిష్ ప్రభుత్వం 1856లో ఆమోదించిన చట్టాలు ఏవి?
   ఎ) హిందూ వితంతు పునర్వివాహ చట్టం
   బి) సతీసహగమన నిషేధం
   సి) మత పరివర్తన హక్కుల చట్టం
   డి) సాధారణ సేవల జాబితా చట్టం
   కింద ఇచ్చిన సంకేతాల నుంచి సమాధానం ఎంచుకోండి
   1) ఎ, సి　2) బి, డి
   3) ఎ, సి, డి　4) ఎ, బి, సి

4. ట్రావెన్‌కోర్‌లో బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిందెవరు?
   1) వేలుతంబి　2) తంగవేలు
   3) మొదలియార్　4) నడర్

5. భారతదేశానికి ప్రథమ బ్రిటిష్ వైస్రాయ్ ఎవరు?
   1) లార్డ్ కానింగ్　2) లార్డ్ బెంటింక్
   3) లార్డ్ కార్న్‌వాలిస్
   4) లార్డ్ వెల్లస్లీ

6. కింది వాటిని జతపరచండి?
   1) మొదటి కర్ణాటక యుద్ధ ఒప్పందం — ఎ) పాండిచ్చేరి సంధి
   2) మొదటి కర్ణాటక యుద్ధ ఒప్పందం — బి) ఎక్స్‌లా చాపెల్ సంధి
   3) మొదటి కర్ణాటక యుద్ధ ఒప్పందం — సి) పారిస్ సంధి
   1) 1–బి, 2–ఎ, 3–సి
   2) 1–బి, 2–సి, 3–ఎ
   3) 1–ఎ, 2–బి, 3–సి
   4) 1–సి, 2–బి, 3–ఎ

7. ప్రతిపాదన(ఎ): నాదిర్‌షా, అహ్మద్–షా–అబ్దాలి దండయాత్రల తర్వాత మొగలుల పతనం వేగవంతమైంది.
   కారణం (ఆర్): బ్రిటిష్ తూర్పు ఇండియా సంఘం కడపటి మొగల్ చక్రవర్తులను ద్వేష భావంతో చూసింది.
   1) 'ఎ', 'ఆర్' రెండూ నిజం. కానీ 'ఆర్', 'ఎ' కి సరైన వివరణ కాదు
   2) 'ఎ' నిజం కానీ 'ఆర్' తప్పు
   3) 'ఎ' తప్పు కానీ 'ఆర్'నిజం
   4) 'ఎ', 'ఆర్' రెండూ నిజం, 'ఆర్' 'ఎ' కి సరైన వివరణ

8. శంకరాచార్యుడు బోధించిన తాత్విక శాఖ?
   ఎ) ద్వైతం　2) అద్వైతం
   3) విశిష్టాద్వైతం　4) ద్వైతాద్వైతం

9. శ్రీకృష్ణదేవరాయల పాలన కాలం?
   1) 1509–1529　2) 1499–1520
   3) 1509–1539　4) 1508–1528

10. లాక్‌బక్ష్ అనే బిరుదు కలిగిన బానిస సుల్తాన్ ఎవరు?
   1) బాల్బన్　2) ఐబక్
   3) ఇల్–టుట్–మిష్
   4) నసీరుద్దీన్ ఖుస్రూ

11. ఉత్తర భారతదేశంలో అరబ్బులకు వ్యతిరేకంగా దృఢంగా నిలిచినది ఎవరు?
   1) చౌహానులు　2) సోలంకీలు
   3) ప్రతిహారులు
   4) పాల, సేన వంశాలు

12. తామ్ర శిలాయుగానికి సంబంధించి కింది వాటిలో సరికానిది గుర్తించండి?
   1) ఈ కాలంలో నగర నిర్మాణం జరిగింది
   2) ఈ కాలం నాటి ప్రజలకు లిపి తెలియదు
   3) ఈ కాలంలోని ప్రజలకు పాలు పాల పదార్థాలు తయారు చేసుకోవడం తెలియదు
   4) శిశుమరణాలు ఎక్కువగా ఉండేవి

13. హరప్పా నాగరికతకు సంబంధించిన ఏ ప్రాంతంలో గుర్రానికి సంబంధించిన అవశేషాలను కనుగొన్నారు?
   1) సుట్కజెండార్　2) అమ్రి
   3) రోపార్　4) సుర్కటోడా

14. 1773 రెగ్యులేటింగ్ చట్టాన్ని దేనికి ప్రథమ చర్చగా పేర్కొంటారు?
   1) భారతదేశం కోసం శాసనం చేసే బ్రిటిష్ పార్లమెంట్ హక్కును నొక్కి చెప్పడం
   2) కార్యనిర్వాహక వర్గం నుంచి శాసన వ్యవస్థను వేరు చేయడం
   3) కార్యనిర్వాహక వర్గం నుంచి న్యాయ వ్యవస్థను వేరు చేయడం
   4) శాసన నిర్మాణాన్ని కేంద్రీకరించడం

15. జతపరచండి?
   వంశం — స్థాపకులు
   1) బృహద్రద వంశం — ఎ) బింబిసారుడు
   2) హర్యాంక వంశం — బి) జరాసంధుడు
   3) శిశునాగ వంశం — సి) శిశునాగుడు
   4) నంద వంశం — డి) మహా పద్మనందుడు
   1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
   2) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
   3) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
   4) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

16. తీర దేవాలయాన్ని (Shore Temple) నిర్మించిన పల్లవరాజు ఎవరు?
   1) మొదటి నరసింహవర్మ
   2) రెండోనరసింహవర్మ
   3) మొదటి మహేంద్రవర్మ
   4) నందివర్మ

17. 1946 డిసెంబర్ 11న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను రాజ్యాంగ పరిషత్ శాశ్వత అధ్యక్షుడిగా ప్రతిపాదించిందెవరు?
   1) హెచ్.సి. ముఖర్జీ
   2) వి.టి. కృష్ణమాచారి
   3) జె.బి. కృపలానీ
   4) జవహర్‌లాల్ నెహ్రూ

18. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాద–లౌకిక' అనే పదాలను చేర్చారు?
   1) 41వ రాజ్యాంగ సవరణ
   2) 42వ రాజ్యాంగ సవరణ
   3) 43వ రాజ్యాంగ సరవణ
   4) 44వ రాజ్యాంగ సవరణ

19. భారత ప్రభుత్వం భారత పౌరులకు ద్వంద్వ పౌరసత్వాన్ని ఎలాంటి పరిస్థితుల్లో కల్పిస్తుంది?
   1) భారతదేశంతో సంబంధం కలిగి ఉన్నదేశాల్లో నివసించే వారికి
   2) గల్ఫ్ ప్రాంతంలో మాత్రమే
   3) కేవలం కొన్ని దేశాల్లో మాత్రమే
   4) అన్ని విదేశాలకు

20. 1953లో భాషా సంయుక్త రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణకు ఏర్పాటు చేసిన కమిషన్‌కు అధ్యక్షత వహించింది?
   1) ఫజల్ అలీ　2) కె.యం. ఫణిక్కర్
   3) హెచ్.ఎస్. కుంజ్రూ
   4) యం.సి. మహాజన్

21. కింది వాటిని జతపరచండి?
   1) PDACT — ఎ) 1971
   2) MISA — బి) 1950
   3) TADA — సి) 1985
   4) POTA — డి) 2002
   1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
   2) 1–బి, 2–ఎ, 3–డి, 4–సి
   3) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
   4) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ

22. ఆదేశిక సూత్రాలకు సంబంధించి
   ఎ) న్యాయ సంరక్షణ లేనివి
   బి) రాజ్యాంగంలో 35–53వరకు గల ఆర్టికల్స్‌లో రాజ్య విధాన ఆదేశిక సూత్రాలను పేర్కొన్నారు
   సి) ఆదేశిక సూత్రాల అమలు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శాసనాలు చేయాలి
   పై వాక్యాల్లో సరైనవి
   1) ఎ, బి　2) బి, సి
   3) ఎ, సి　4) ఎ, బి, సి

23. ప్రాథమిక విధులను రాజ్యాంగంలో ఎప్పుడు పొందుపరిచారు?
   1) 1975　2) 1976
   3) 1977　4) 1979

24. భారతదేశంలో రాష్ట్రపతికి ఉన్న ఆర్డినెన్స్ జారీ చేసే అధికార మూలాలు ఏ చట్టంలో ఉండేవి?
   1) కౌన్సిళ్ల చట్టం –1861
   2) భారత ప్రభుత్వ చట్టం –1935
   3) భారత ప్రభుత్వ చట్టం –1919
   4) రెగ్యులేటింగ్ చట్టం –1773

25. ఏ లోక్‌సభ పదవీకాలాన్ని 5 సంవత్సరాలకు మించి పొడిగించడమైనది?
   1) 4వ లోక్‌సభ　2) 6వ లోక్‌సభ
   3) 7వ లోక్‌సభ　4) 5వ లోక్‌సభ

26. కింది వాటిలో 'రూల్ ఆఫ్ లా'తో సంబంధం కలిగి ఉన్నవి ఏవి?
   1) సమాజంలో అందరు చట్టం ముందు సమానులే
   2) భూ హక్కు చట్టం ఎలా ఉపయోగపడుతుందో పౌరులకు వివరించాలి
   3) ప్రత్యేక తరగతికి చెందిన ప్రజలకు ప్రత్యేక న్యాయవ్యవస్థ లేకపోవడం
   పైవాటిలో సరైనది ఏది?
   1) 1, 2　2) 2, 3
   3) 1　4) 1, 2, 3

27. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లును గవర్నర్ తన వద్ద రిజర్వు చేసుకున్నప్పుడు?
   1) అతన్ని తొలగించవచ్చు
   2) అతడు దాన్ని రాష్ట్రపతికి పంపవచ్చు
   3) అపరిమిత కాలం ఆ బిల్లును పెండింగులో ఉంచవచ్చు
   4) అతడు తర్వాత ఆ బిల్లుకు తన ఆమోదాన్ని ఇవ్వవచ్చు

28. అశోక్ మెహతా కమిటీ 1978 సిఫారసులకు సంబంధించి కింది వాటిలో సరికానివి ఏవి?
   ఎ) జిల్లాస్థాయిలో ఆడిట్ చేయాలి
   బి) ఎస్సీ, ఎస్టీలకు జనాభా ఆధారంగా సీట్లను రిజర్వ్ చేయాలి
   సి) గ్రామ పంచాయతీలను రద్దు చేయాలి
   డి) జిల్లా పరిషత్‌లను క్రమంగా రద్దు చేయాలి
   1) ఎ, బి, సి　2) ఎ, సి
   3) బి, సి　4) డి మాత్రమే

29. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఎవరితో నియమించబడతాడు?
   1) ప్రధానమంత్రి　2) రాష్ట్రపతి
   3) పార్లమెంట్
   4) పార్లమెంట్ సలహా మేరకు రాష్ట్రపతి

30. కింది వాటిలో సరికానిది ఏది?
   1) జాతీయ ఎస్సీ కమిషన్‌లో ఒక చైర్మన్, ఒక వైస్ చైర్మన్, ముగ్గురు సభ్యులు ఉంటారు
   2) జాతీయ ఎస్టీ కమిషన్‌లో ఒక చైర్మన్, ఒక వైస్‌చైర్మన్, ముగ్గురు సభ్యులు ఉంటారు
   3) జాతీయ మహిళా కమిషన్‌లో ఒక చైర్మన్, ఒక వైస్ చైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు
   4) జాతీయ మైనారిటీ కమిషన్‌లో ఒక చైర్మన్, ఒక వైస్ చైర్మన్, నలుగురు సభ్యులు ఉంటారు

31. దేనిలో అత్యధికంగా ధ్వని వేగం ఉంటుంది?
   1) నీరు　2) ఉక్కు
   3) గాలి　4) శూన్యం

32. ప్రధానమైన మూడు రంగులు?
   1) నీలం, ఆకుపచ్చ, ఎరుపు
   2) నీలం, పసుపుపచ్చ, ఆకుపచ్చ
   3) నీలం, పసుపుపచ్చ, ఎరుపు
   4) పసుపుపచ్చ, ఆకుపచ్చ, ఎరుపు

33. కింది వాటిని జతపరచండి?
   ధ్వని — తీవ్రత
   1) టెలిఫోన్ మోగుతున్నప్పుడు — 1) 60 డిబి
   2) ట్రాఫిక్ ఉన్నప్పుడు — 2) 90 డిబి
   3) మామూలు సంభాషణ — 3) 40 డిబి
   4) రాక్ సంగీతం — 4) 120 డిబి

34. వేసవిలో నల్లటిరోడ్డుపై నీరు ఉన్నట్లు కనిపించడానికి కారణం ఏది?
   1) వివర్తనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) సంబద్ధత　4) వ్యతీకరణం

35. కిర్కాఫ్ జంక్షన్ నియమం దేని పర్యవసానం?
   1) విద్యుత్ శక్తి నిత్యత్వం
   2) ఎలక్ట్రాన్ ద్రవ్యరాశి నిత్యత్వం
   3) ఎలక్ట్రాన్ ద్రవ్యవేగ నిత్యత్వం
   4) విద్యుదావేశ నిత్యత్వం

36. కింది వాటిలో సరైనవి ఏవి?
   ఎ) ఒక అయస్కాంత ధృవసత్వం ప్రమాణాలు ఆంపియర్ –మీటర్
   బి) అయస్కాంత భ్రామకం ప్రమాణాలు ఆంపియర్ – మీటర్$^2$
   1) ఎ　2) బి
   3) ఎ, బి　4) ఏవీకావు

37. కిందివాటిలో డయా అయస్కాంత పదార్థం కానిదేది?
   1) నికెల్　2) కోబాల్ట్
   3) డిస్ప్రోసియం　4) క్రోమియం

38. ఐ.సి. చిప్ మీద ఉన్న పొర దేనితో తయారవుతుంది?
   1) సిలికాన్　2) నికెల్
   3) ఇనుము　4) రాగి

39. కింది వాటిలో సరికానిది?
   1) నీటి విశిష్టోష్ణం అనేది ద్రవ పదార్థాల కంటే ఎక్కువ
   2) పాదరసం విశిష్టోష్ణం, ద్రవపదార్థాల కంటే ఎక్కువ
   3) ద్రవ ఉష్ణోగ్రత మాపకాల్లో పాదరసం కాని, ఆల్కహాలు కాని ఉపయోగిస్తారు
   4) జ్వరమానినిలో పాదరసం వాడతారు

40. 40 డిగ్రీల సెల్సియస్ 500 మి.లీ. నీటిని అంతే పరిమాణం గల 70 డిగ్రీల సెల్సియస్ గల నీటిని కలిపినపుడు ఫలిత ఉష్ణోగ్రత విలువ?
   1) 110 డిగ్రీల సెల్సియస్
   2) 55 డిగ్రీల సెల్సియస్
   3) 30 డిగ్రీల సెల్సియస్
   4) 65 డిగ్రీల సెల్సియస్

41. కింద పేర్కొన్న ఏ సూత్రంపై ఆధారపడి రాకెట్ పనిచేస్తుంది?
   1) శక్తి నియ్యత్వ నియమం
   2) బెర్నౌలీ నియమం
   3) అవగాడ్రో సిద్ధాంతం
   4) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం

42. గుర్రం స్వారీ చేసేవారు గుర్రం హఠాత్తుగా ముందుకు కదిలితే పడిపోయే ప్రమాదం ఉంది. దీనికి కారణమేమిటి?
   1) జడత్వ భ్రామకం
   2) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
   3) నిశ్చల జడత్వం
   4) న్యూటన్ మూడో గమన నియమం

43. కిందివాటిలోసరైనవి ఏవి?
   ఎ) స్నిగ్ధత పీడనంపై ఆధారపడదు
   బి) వాయువుల స్నిగ్ధత ఉష్ణోగ్రత పెరిగితే తగ్గుతుంది
   1) ఎ　2) బి
   3) ఎ, బి　4) పైవేవీకావు

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1–3 | 2–2 | 3–3 | 4–1 |
| 5–1 | 6–1 | 7–1 | 8–2 |
| 9–1 | 10–2 | 11–3 | 12–1 |
| 13–4 | 14–1 | 15–2 | 16–2 |
| 17–3 | 18–2 | 19–3 | 20–1 |
| 21–3 | 22–3 | 23–2 | 24–1 |
| 25–4 | 26–4 | 27–2 | 28–4 |
| 29–2 | 30–3 | 31–2 | 32–1 |
| 33–1 | 34–2 | 35–4 | 36–3 |
| 37–4 | 38–1 | 39–2 | 40–2 |
| 41–4 | 42–3 | 43–4 | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ 9652578639